# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA




## అమెరికాకు చైనా ఝలక్

దీటుగా ప్రతీకార సుంకాల ప్రకటన › 8

తామూ 34% టారిఫ్‌లు వేస్తామన్న డ్రాగన్



## ఇదిగో గోల్డ్ కార్డ్

ఫస్ట్‌లుక్‌ను ఆవిష్కరించిన ట్రంప్

5 మిలియన్ డాలర్లు చెల్లించి కార్డును పొందొచ్చని వెల్లడి › 7


శనివారం SATURDAY 5.4.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 300 ‖ వెల (Price) రూ.6.50


అష్టమి

శనివారం, సూర్యోదయం: 6-08, సూర్యాస్తమయం: 6-30. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: అష్టమి రాత్రి 7-27 వరకు. నక్షత్రం: పునర్వసు తెల్లవారుజామున 5-31 వరకు. వర్జ్యం: సాయంత్రం 5-19 నుంచి సాయంత్రం 6-56 వరకు. రాహుకాలం: ఉదయం 9-13 నుంచి ఉదయం 10-46 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-08 నుంచి ఉదయం 6-57 వరకు. అమృతకాలం: రాత్రి 3-06 నుంచి తెల్లవారుజామున 4-43 వరకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


● పాపం అనిపించడం లేదా!



అది అడవే కాదన్నరు. అక్కడ జింకలే లేవన్నరు. విధ్వంసం సృష్టించింద్రు. పచ్చని చెట్లను నేలకూల్చింద్రు. ఇన్నాళ్లూ ఆ పచ్చని చెట్ల మధ్య, ఆ దట్టమైన అడవిలో స్వేచ్ఛగా విహరించిన వన్యప్రాణులు నిలువ నీడ కోల్పోయాయి. దిక్కుతోచని స్థితిలో, కాస్తంత నీడను వెతుక్కుంటూ దారితప్పి బయటకొస్తున్నాయి. ఇదిగో.. శుక్రవారం అలా గోపనపల్లిలోని ఓ ఇంటిలోకి వచ్చిందే ఈ జింక! అది అడవో కాదో.. అక్కడ జింకలున్నాయో.. లేవో? అర్థం చేసుకోవడానికి ఈ ఒక్క దృశ్యం చాలదా?

నగరపు ఊపిరి తిత్తులు పిసికేసినట్టు?



అదిగో.. ఈ చిత్రంలో దూరంగా కనిపిస్తున్నది కాంక్రీట్ జంగిల్.. దానిని ఆనుకొని చిట్టడవిలా.. ఏపుగా పెరిగిన మహావృక్షాలు.. ఎన్నో రకాల వన్య ప్రాణులకు, ఔషధ మొక్కలకు నెలవైన ప్రాంతం. అదే హైదరాబాద్ మహానగరానికి లంగ్ స్పేస్! అందులోనే సహజసిద్ధమైన నీటి కొలను. దానికి ఇవతల కనిపిస్తున్నదే రేవంత్ సర్కారు సాగించిన విధ్వంస కాండతో ఎడారిలా మారిన ప్రాంతం.

● మచ్చలజింక మరణవాంగ్మూలం!!



ఇది రేవంత్ సర్కారు అత్యంత అమానుషంగా, మూర్ఖంగా సాగించిన విధ్వంసకాండపై ఒక మచ్చలజింక ఇచ్చిన మరణవాంగ్మూలం! ఇన్నాళ్లూ తమకు నీడనిచ్చిన అడవి మాయమవ్వడంతో అక్కడ బతికేదారిలేక, మరో కొత్త ఆవాసాన్ని వెదుక్కుంటూ హెచ్‌సీయూ క్యాంపస్‌లోకి వచ్చిందీ జింక. పాపం.. ధ్వంసమైన అడవిని దాటి బయటకు రావడమే ఆలస్యం.. కుక్కల గుంపు దాడిలో తీవ్రంగా గాయపడింది. అది గమనించిన విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది దానిని దవాఖానకు తరలించారు. ఒకవైపు తన గూడు చెదిరిపోయిందన్న మానసిక వేదన.. మరోవైపు కుక్కల దాడి తాలూకు గాయాల బాధ.. తట్టుకోలేకపోయింది. ప్రాణం విడిచింది. ఇంతకు మించి ఒక మూగజీవి ఇంకే మరణవాంగ్మూలం ఇవ్వగలదు?

# అబద్ధమే సిగ్గుపడేలా!

## అవి సెంట్రల్ యూనివర్సిటీ భూములు కావన్నరు.. చెట్లు పెరిగితే అడవి అయితదా? అని హేళన చేసింద్రు

## జింకలే లేవన్నరు.. నెమళ్లు ఎక్కడైనా ఉంటయన్నరు.. ఇప్పుడేమో 'ఎకో పార్కు' కోసమేనంటూ కొత్త డ్రామా!

- దేశంలోనే అతిపెద్ద ఎకో పార్కుగా అభివృద్ధి చేస్తామని కేటీఆర్ చేసిన ప్రకటనతో ఉలిక్కిపడ్డ ప్రభుత్వ పెద్దలు
- ఆ వెంటే 2 వేల ఎకరాల్లో అతిపెద్ద ఎకోపార్కు ఏర్పాటు అంటూ బాకా పత్రికలకు లీకులు.. కథనాల వంటావార్పు
- హెచ్‌సీయూ భూములు తాకట్టు పెట్టి 10 వేల కోట్ల అప్పు
- రైతు భరోసా కోసం ఐసీఐసీఐ కన్సార్షియం నుంచి రుణం
- ఆ పైసలు ఫలహారం కావడంతో భూములమ్మాలని నిర్ణయం
- 400 ఎకరాలకు రూ.30 వేల కోట్లు వస్తాయని అంచనా
- ఓ ఫార్మా-రియల్ కంపెనీతో 150 ఎకరాలకు అవగాహన?
- వర్సిటీ భూములు అమ్మితేనే రేవంత్ సర్కారుకు పూట గడిచేది
- వర్సిటీ భూములపైకి వందలాది బుల్డోజర్లతో దండయాత్ర
- ఇప్పటికే దాదాపు వంద ఎకరాలకు పైగా చెట్ల కూల్చివేత
- సుప్రీంకోర్టు జోక్యంతో సర్కారు గొంతులో వెలక్కాయ
- నష్ట నివారణ కోసం ఎకో పార్కు పేరిట నయా నాటకం

హైదరాబాద్ సిటీబ్యూరో, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ : 'అబద్ధం చెప్పినా అతికినట్టుండాలె!' అంటారు పెద్దలు! కానీ హెచ్‌సీయూ భూముల విషయంలో రేవంత్ సర్కారు ఆడిన.. ఆడుతున్న అబద్ధాలు చూస్తుంటే ఆ అబద్ధమే సిగ్గుపడేలా ఉన్నాయి! ఉన్న పళంగా రాత్రికిరాత్రే వర్సిటీ భూములపై వందలాది బుల్డోజర్లతో దండయాత్ర చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తీవ్ర విమర్శలు రావడం, పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులు ఉద్యమాన్ని ఉధృతం చేయడంతో అసలవి హెచ్‌సీయూ భూములే కావని › 3వ పేజీలో

ఆ భూముల్లో జింకలు, పులులు, సింహాలు జీవరాశులేం లేవు. కొన్ని గుంటనక్కలు అక్కడ చేరి అభివృద్ధిని అడ్డుకుంటున్నాయి.

-అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

అసలైన అడవిలోనే జింకలు లేవు. కంచ గచ్చిబౌలి భూముల్లో జింకలు ఉన్నాయంటున్న వాళ్లు ప్రాపర్‌గా చదువుకొన్న వాళ్లేనా? లేకుంటే భ్రమల్లో బతుకుతున్నారా?

-ఢిల్లీ మీడియాతో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

### ఇవి జింకలా.. గుంటనక్కలా?

మీరే వచ్చి నిర్ధారణ చేసుకోండి.. సీఎంకు హెచ్‌సీయూ విద్యార్థుల సవాల్

## సినిమా వాళ్లకు రాజకీయాలెందుకు?

హెచ్‌సీయూ భూములతో మీకేం సంబంధం?

వ్యక్తిగత ప్రచారం కోసం ప్రభుత్వాన్ని విమర్శిస్తారా? › 3

ఓ ప్రొడ్యూసర్‌కు ముఖ్యనేత ఫోన్.. ఎడాపెడా వాయింపు




## డైవర్షన్‌తో డీప్ డ్యామేజీ! › 4

బెడిసికొట్టిన రేవంత్ ప్రభుత్వ డైవర్షన్ పాలి'ట్రిక్స్'

రాష్ట్రంలోని సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు హెచ్‌సీయూ వివాదాన్ని తెరమీదకు తెచ్చిన సర్కారు

నెటిజన్ల ప్రశ్నలకు ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్' విశ్లేషణలు

## గుక్కెడు నీటికి.. బండెనక బండికట్టి

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తీవ్రతకు ఈ చిత్రం అద్దం పడుతున్నది. గొంతు తడుపుకొనేందుకు నట్టెండలో కిలోమీటర్ల కొద్దీ దూరం వెళ్లి ఎడ్లబండ్లపై నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొన్నది. ఆదిలాబాద్ జిలా ఇంద్రవెల్లి మండలం అంద్‌గూడ పంచాయతీ పరిధిలోని మామిడిగూడ గూడెం గిరిజనులు, ఇలా ఎడ్లబండ్లపై డ్రమ్ములు కట్టుకొని దూరాన ఉన్న వ్యవసాయ బావుల నుంచి తాగునీటిని తెచ్చుకుంటున్నారు. గూడెంలో పంపులు, బావులు ఎండిపోవడం, మిషన్ భగీరథ పథకంపై నిర్లక్ష్యపు నీడలు కమ్ముకోవడంతో వారికి నీటి గోస తప్పడం లేదు.

ఫొటో: పవార్ శివాజీ, ఇంద్రవెల్లి



## బ్లీచింగ్ పౌడర్‌కు పైసల్లేవ్!

మంచినీటి ట్యాంకులు కడగలేని దుస్థితి

పంచాయతీలకు నిధుల విడుదల కరువు

నెలకోసారీ శుభ్రం చేయని ట్యాంకులెన్నో

క్లోరినేషన్‌నూ పట్టించుకోని అధికారులు

కలుషితమవుతున్న మిషన్ భగీరథ నీరు

డయేరియా ముప్పు అంచున ప్రజానీకం

› 4



## కాంగ్రెస్ పాలనలో వలసబాట!

ఖాళీ అవుతున్న గోదావరి తీర గ్రామం బెస్తపల్లి

బీఆర్‌ఎస్ పాలనలో కాళేశ్వరంతో నిండుగా జలాలు

చేపల వేటతో తీర గ్రామాల మత్స్యకారులకు ఉపాధి

నాలుగేండ్లు రంది లేకుండా కుటుంబాలతో కలిసుండె

కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో అంతా అయోమయం

గోదావరి ఎడారిలా మారడంతో దెబ్బతిన్న ఉపాధి › 5

మళ్లీ బొంబాయి, దుబాయి, హైదరాబాద్‌కు పయనం

## డిగ్రీలో బకెట్ సిస్టం రద్దు

మళ్లీ దోస్త్ విధానం తీసుకురానున్న ఉన్నత విద్యా మండలి

నిరంతర పరీక్షల మూల్యాంకనం, జూన్‌లో ఫస్టియర్ క్లాసులు › 9

రాష్ట్ర ఉన్నత విద్యామండలి సమావేశంలో పలు నిర్ణయాలు


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE

Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 58 | 120 | 206 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 142 | 234 |

Conditions Apply.

Issued in the interest of consumers


## ప్రిలిమ్స్ పాసైనా 3 మార్కులే!

### గ్రూప్-1 మెయిన్ మూల్యాంకనంపై అభ్యర్థుల విస్మయం

6 పేపర్లు.. మొత్తం 900 మార్కులు.. చాలా మందికి వచ్చినవి 2, 3, 6, 8, 9

జనరల్ ఇంగ్లిష్‌లో 72 మార్కులొచ్చిన అభ్యర్థికి 6 పేపర్లలో వచ్చినవి మూడే

అద్భుత మూల్యాంకనమంటే ఇదేనా?.. టీజీపీఎస్సీని ప్రశ్నిస్తున్న నిరుద్యోగులు

హైదరాబాద్, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ) : మొత్తం ఆరు పేపర్లు. 900 మార్కులు. తెలిసిన విషయాలు రాసినా 150 మార్కుల పేపర్‌కు 10-20 మార్కులైనా వస్తాయి. గ్రూప్-1 మెయిన్స్‌లో పేపర్‌కు 10 మార్కులు కాదు కదా.. మొత్తం ఆరు పేపర్లు కలిపినా పది మార్కులేయ లేదు. పైగా వారంతా గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష పాసైనవారే. ప్రతిభ చూపిన వారే. ఇక జనరల్ ఇంగ్లిష్‌లో 72 మార్కులొచ్చిన అభ్యర్థికి మొత్తం 6 పేపర్లు, 900 మార్కులకు వేసింది మూడు మార్కులే. ఇది టీజీపీఎస్సీ చెప్పుకునే అతి గొప్ప మూల్యాంకనం. గ్రూప్-1 మెయిన్స్‌లో కొందరు అభ్యర్థులకు 900 మార్కులకు 2, 3, 8,9, 6 మార్కులేశారు. ఈ › 4వ పేజీలో

గ్రూప్ -1 టాపర్లలో 13 మంది ఏపీ వారే! › 4



## సన్నబియ్యం నో స్టాక్

మరో గ్యారెంటీ అట్టర్‌ఫ్లాప్.. మొదలు పెట్టిన రెండోరోజే నిలిచిపోయిన సన్నబియ్యం పంపిణీ

రేషన్‌షాపులకు చేరింది 50% కోటానే


పూర్తిస్థాయి సరఫరాలో ప్రభుత్వం విఫలం

బియ్యం లేక షాప్‌లు మూసివేస్తున్న డీలర్లు

నిరాశతో వెనుదిరిగి వెళ్లిపోతున్న లబ్ధిదారులు

నమస్తే తెలంగాణ న్యూస్‌నెట్ వర్క్, , ఏప్రిల్ 4: రాష్ట్రవ్యాప్తంగా ఉగాది పండుగ నాడు రేషన్‌కార్డుదారులకు ఎంతో అట్టహాసంగా ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం లబ్ధిదారులను ఆదిలోనే నిరాశ పరిచింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని రేషన్ దుకాణాల్లో మూడో రోజు నుంచే 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయి. తగినంత నిల్వలు లేకపోవడంతో చాలా దుకాణాల్లో తొలి రెండు రోజులు మాత్రమే అరకొరగా పంపిణీ సాగింది. 'బియ్యం స్టాక్ లేదు.. బియ్యం వచ్చాక పోస్తాం. వారం రోజులు ఆగాలి' అంటూ డీలర్లు రేషన్‌కార్డుదారులను ఒట్టి చేతులతో తిరిగి పంపిస్తున్నారు. మంచిర్యాల జిల్లావ్యాప్తంగా › 12వ పేజీలో

# సన్నాల ధర ఢమాల్



సన్నవడ్లు కొనకుండా మిల్లర్లు ఇబ్బందులు పెడుతుండటంతో రైతులు కన్నెర్రజేశారు. ధాన్యం లోడ్లు పెద్దఎత్తున వచ్చినా మిల్లుల గేట్లు మూసేడంపై మండిపడుతూ నల్లగొండ జిల్లా శెట్టిపాలెంలో రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేశారు.

వారం కింద క్వింటా సన్నవడ్ల ధర 2500

ప్రస్తుత మార్కెట్‌లో 2200 దాటని రేటు

సిండికేట్‌గామారి దోచుకుంటున్న మిల్లర్లు

అధికారుల పర్యవేక్షణ లేక రైతులకు నష్టం

మిర్యాలగూడ, ఏప్రిల్ 4: అన్నదాతలు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకునేందుకు రైస్ మిల్లుల వద్దకు వెళ్తే మిల్లర్లు రైతులను నిలువునా దోచుకుంటున్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లాలో అక్కడక్కడా వాన చినుకులు పడటం, వాతావరణం మబ్బులు పట్టడంతో ఇదే అదునుగా మిల్లర్లు ధాన్యం ధరలను అమాంతం తగ్గించేశారు. పలురకాల సాకులు చూపిస్తూ సన్నవడ్లకు ప్రభుత్వ మద్దతు ధర రూ.2,320 ఉండగా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన వాటికి ప్రభుత్వం అదనంగా 500 బోనస్ ప్రకటించింది. ఈ లెక్కన క్వింటాకు రూ.2,820 వరకు ధర దక్కాలి. కానీ, రైస్ మిల్లర్లు మాత్రం ధాన్యం ధరలను అమాంతం తగ్గించి రైతులను దోచుకుంటున్నారు. నాగార్జునసాగర్ › 12వ పేజీలో